విజయవాడ వార్త

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,మే 12,ప్రభాతవార్త :** అన్న క్యాంటీన్‌లో క్యూలైన్ల వద్ద నీడ ఉండేటట్లు ఏర్పాటు చేయమని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ప్రజల కోసం రక్షణ చర్యలు తీసుకుంటుందన్నారు. తన పర్యటనలో భాగంగా ఆయన ప్రధాన కూడళ్ళల్లో నీడను ఏర్పాటు చేయడమే కాకుండా అన్నా క్యాంటీన్‌లలో కూడ క్యూలైన్ల వద్ద నీడను



నగర పర్యటనలో భాగంగా ఆయన రాణీగారితోట వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రజలకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో క్యూలైన్ల వద్ద నీడ ఉండేటట్లు చర్యలు తీసుకోమని సూచించగా,గులాబితోట అన్న క్యాంటీన్లో ఆ విధంగా చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అన్న క్యాంటీన్‌లో ఎటువంటి వసతులు కావాలన్నా సందేహం లేకుండా వెంటనే ప్రజలకు ఇబ్బంది కల్గకుండా చేయాలని ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మరమ్మత్తులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. అంతేకాక నగరంలో ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నగరపాలక సంస్థ ఏర్పాటు చేశామన్నారు. నగరంలోని మిని గార్బేజ్ స్టేషన్‌లో ఉన్న కాంపాక్టర్ బిన్‌లలో ఎటువంటి మరమ్మత్తులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని మరమ్మత్తులు చేస్తూ వ్యర్థ సేకరణలో ఎటువంటి లోపం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. నగరాన్ని అందంగా ఉంచేందుకు నూతనంగా వాల్ పెయింటింగ్‌లు,మ్యూజికల్ ఆర్ట్స్ వేయించమన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఈ పెయింటింగ్‌లు నగరానికి అందంగా మాత్రమే కాకుండా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చిత్రాలు ఉండాలన్నారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## పది ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

### హెచ్‌ఎం హైమేశ్వరరావు

**ఎ కొండూరు, మే 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల చీమలపాడు జడ్పీ హైస్కూల్లో 10వతరగతి పబ్లిక్ పరీక్షల్లో 50మంది విద్యార్థులకు 43మంది పాసవ్వగా 7గురు విద్యార్థులు ఫెయిలయ్యారు. హైస్కూలు హెచ్‌ఎం రాజులపాటి హైమేశ్వరరావు సిబ్బందితో కలిసి ఉదయం 7.30 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే డ్రాపవుట్స్‌లను తీసుకొచ్చే బాధ్యతను సిఆర్‌పి ఎన్ ప్రసాదరావు అంకితభావంతో పనిచేస్తూ వారిని ఈ ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చైతన్యవంతం చేయడంలో ప్రముఖపాత్ర వహించారు.

## వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవం

### హనుమాన్ జయంతి సందర్భంగా భారీగా వచ్చిన భక్తులు

**కంచికచర్ల మే 12, ప్రభాతవార్త :** కంచికచర్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు. పరిటాల శివారు జాతీయ రహదారిపై ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన 135 అడుగుల అభయ వీర హనుమాన్ విగ్రహాన్ని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మరియు ఇతర ప్రాంతాల నుండి వివిధ వాహనాలలో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నందిగామ రూరల్ సిఐ చవాన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కంచికచర్ల ఎస్ఐలు విశ్వనాథ్, నాని నరేంద్ర, మరియు పోలీస్ సిబ్బంది సహకారంతో ఆంజనేయస్వామి ఆలయం వద్ద మరియు జాతీయ రహదారిపై బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేశారు. ముఖ్యంగా భక్తుల రాక పోకలను వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల పట్లభద్రతా ఏర్పాట్లను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఏవిధమైన



ఇబ్బందులు లేకుండా భక్తులు హనుమాన్ చాలిసా పాటిస్తూ ఆంజనేయస్వామి నామస్మరణతో కోలాహలంగా ఆహ్లాదరక వాతావరణంలో ప్రశాంతంగా అభయ వీర హనుమాన్ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ఆంజనేయస్వామి భక్తుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తుల సౌకర్యం నిమిత్తం ఎండ తగలకుండా షామియానా టెంట్లు, కొబ్బరి పీసుతో తయారు చేసిన వాకింగ్ మ్యాట్‌లు, తాగునీరు, భోజన సదుపాయాలు , పార్కింగ్ వాష్ రూమ్స్ తదితర సౌకర్యాలను అధికారులు ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు. అదేవిధంగా కంచికచర్ల పాత శివాలయంలోని ఆంజనేయస్వామి ని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండే భక్తులు పోటెత్తారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, త్రాగునీరు, అల్పా హారాలు, అన్నదానం తదితర కార్యక్రమాలను ఆలయ అర్చకులు, ధర్మకర్తలు కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు.



## రీ సైకిల్ సెంటర్లను అధికారులు పర్యవేక్షిస్తుండాలి

### కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మే 12,ప్రభాతవార్త :** రెడ్యూస్,రీ-యూజ్,రీ సైకిల్ సెంటర్లను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని,ఘాట్ల వద్ద వ్యర్థాలను ఎప్పటికప్పుడు డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా శాఖాధిపతులు పర్యవేక్షించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రధాన కార్యాలయం లోని తమ ఛాంబర్ వద్ద ఉన్న సమావేశపు గదిలో శాఖాధిపతులతో స్వచ్ఛ సర్వేక్షణ్ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యర్థ నిర్వహణ పూర్తి స్థాయిలో నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో స్వచ్ఛ సర్వేక్షన్



ఓటింగ్ అవగాహనను విస్తృతంగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా విజయవాడ నగరపాలక సంస్థను ఉత్తమ స్థానంలో నిలిపేందుకు తమ అభిప్రాయాలను తెలిపాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్)డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్ ఇంఛార్జి పి.సత్యకుమారి,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ,డాక్టర్ గోపాలనాయక్‌లు పాల్గొన్నారు.

## ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌తో చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

### రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి

**విజయవాడ, మే 12 (ప్రభాతవార్త):** చిన్నారుల బంగారు భవితకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవచేతన కార్యక్రమం విజయవంతానికి ప్రణాళికాయుతమైన చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం విజయవాడ, కృష్ణలంకలోని భ్రమరాంబపురం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న నవచేతన కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు. ప్రత్యేక యాప్‌లో సమాచారాన్ని పొందుపరుస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి మాట్లాడుతూ చిన్నారుల్లో అభివృద్ధి ఆలస్యాలు, వైకల్యతను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి తక్షణ సహాయక సేవలు అందించేందుకు ప్రభుత్వం "ఈసీడీ నవచేతన" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత మొబైల్, డిజిటల్ టూల్స్ ద్వారా పిల్లల అభివృద్ధి స్థాయిని అంచనా వేయొచ్చన్నారు. చిన్నారుల శారీరక, మానసిక, భాషా, సామాజిక, స్వయం సహాయక నైపుణ్యాలను పరిశీలించి సమస్యలను ముందుగానే గుర్తించే చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల ప్రవర్తన, మాట, కదలికలు, సామాజిక నైపుణ్యాలను పరిశీలించి స్క్రీనింగ్ డేటాను నమోదు చేస్తున్నారని.. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన పిల్లలను వైద్య, ఇతర నిపుణుల వద్దకు సిఫారసు చేసి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నారుల ప్రవర్తనలో మార్పులు, మాటల్లో ఆలస్యం లేదా ఇతర అభివృద్ధి సమస్యలు గమనించిన వెంటనే తల్లిదండ్రుల సహకారం ద్వారా పిల్లలకు సమయానికి సరైన సేవలు



అందించేలా చేయవచ్చని.. వారి బంగారు భవితకు బాటలు వేయొచ్చని పేర్కొన్నారు. సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన చికిత్స, థెరపీ, ప్రత్యేక శిక్షణ అందించవచ్చన్నారు. ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు కల్పించి పాఠశాల సిద్ధతను పెంపొందించడం, సమగ్ర అభివృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం పాల్గొన్నారు.

## ఎ.పి రీ సర్వే ప్రాజెక్టును పరిశీలించిన అస్సాం ఐఎఎస్ అధికారులు

**విజయవాడ, మే 12 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వే ప్రాజెక్టును అధ్యయనం చేసేందుకు అస్సాం రాష్ట్ర ప్రతినిధి బృందం మంగళవారం ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించింది. అస్సాం రాష్ట్ర రిటైర్డ్ ఐఎఎస్ అధికారి నాజరుల్




ఇస్లాం ఆధ్వర్యంలో అస్సాం రాష్ట్ర సర్వే – సెటిల్మెంట్, భూ రికార్డుల శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ డైరెక్టర్, పబిర్ కుమార్ గుప్తా, భూ రికార్డుల అదనపు డైరెక్టర్ మనబ్ జ్యోతిదాస్, సహాయ సంచాలకులు వాహిదుల్ రెహమాన్, షా నవాజ్ కౌసర్ టపాదార్, జ్యోతిర్మయి బారూహ్ ఈ బృందంలో ఉన్నారు. జిల్లాలోని నందిగామ, పరిటాల గ్రామాలలో పర్యటించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న భూముల రీ సర్వే విధానాన్ని మంగళవారం వారు పరిశీలించారు. తొలుత వారు జోన్1 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సిహెచ్.వి.ఎస్.ఎన్.కుమార్ ఆధ్వర్యంలో రీ సర్వేలో అవలంబిస్తున్న సాంకేతిక వివరాలను తెలియచేశారు. పూర్వపు సర్వే రికార్డులు, నూతనంగా అక్షాంశ రేఖాంశాలతో అత్యంత ఖచ్చితత్వంతో రూపొందిస్తున్న సర్వే రికార్డులను ఆయన వివరించారు. డి.జి.పి.ఎస్ రోవర్లను వినియోగించి భూముల కొలతలు తీసుకుంటున్న విధానం తర్వాత సర్వే రికార్డులను రూపొందిస్తున్న తీరును సిహెచ్.వి.ఎస్.ఎన్.కుమార్ అస్సాం రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకు వివరించారు.

## నేడు నాగ్‌పూర్ తాజ్‌బాబా మహాత్ముల ఛబ్బీస్ షరీఫ్

### పీఠాధిపతి ఖాజా బాబా

**ఎ కొండూరు, మే 12, ప్రభాతవార్త :** ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ చీమలపాడు షరీఫ్‌లో అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీబాబా వారి దివ్య ఆశీస్సులతో ఈ నెల 13న బుధవారం సాయంత్రం 7గంటలకు నాగ్‌పూర్ షరీఫ్ మహాత్ములు హుజూర్ హజరత్ సర్కార్ సయ్యద్ ముహమ్మద్ తాజుద్దీన్ తాజుల్ ఔలియా ఛబ్బీస్ షరీఫ్ అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా అతావుల్లా బాబా దర్బార్‌లో కుల మత వర్గ విచక్షణ లేకుండా వేలాది మందికి మహాదివ్య అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖాజా బాబా తెలిపారు. జాఫర్ షరీఫ్ బొగ్గాది తాజ్ ఖాదర్ బాబు (ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్) తదతరులు బాబా భక్తులకు సేవలందించి పరితపిస్తారు.



## క్షేత్రస్థాయిలో కిల్కారి సేవలు అమలు తీరు పరిశీలన

కంచికచర్ల మే 12 ప్రభాతవార్త: కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన కిల్కారి స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ చంద్రశేఖర్ పిహెచ్‌సి టీంను కలసి కిల్కారి లిసినర్షిప్ ఇంప్రూవ్ అయ్యేటట్లు చూడాలని చెప్పారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కంచికచర్ల -1,2,3 సబ్ సెంటర్స్‌ని సందర్శించారు. గర్భిణీలు మరియు బాలింతలను కలిసి కిల్కారి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి కిల్కారి సేవలు గురించి అవగాహన కలిపించారు. కిల్కారి కాల్ సెంటర్ 911600403660 ని



గర్భిణీలు మరియు బాలింతలు మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలని అని సూచించారు. మరల వినాలి అనుకుంటే 14423 లేక టోల్‌ఫ్రీ నంబర్‌కి చేసి వినవచ్చు. కిల్కారి కాల్‌ని కేంద్ర ప్రభుత్వం మాత శిశు మరణాలు తగ్గించడానికి ప్రవేశ పెట్టడం జరిగిందని కిల్కారి కాల్ నెలకు ఒకసారి వాయిస్ ద్వారా తల్లి బిడ్డల సంరక్షణ గురించి చెపుతారు. ఈ కిల్కారి కాల్‌లో గర్భిణీ, బాలింతలు, తీసుకోవలసిన జాగ్రత్తలు , పౌష్టికాహారం గురించి హై రిస్క్ గురించి బర్త్ ప్లాన్ టీకాలు గురించి ఇలా ప్రతి గర్భిణీ మరియు బాలింత అవసరమైన అతి ప్రాముఖ్యమైన సలహాలు సూచనలు తెలియజేస్తారని కిల్కారి కాల్ గర్భిణీ అయినా 4 నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయి ఈ కిల్కారి కాల్ సేవలను ప్రతి గర్భిణీ మరియు బాలింత ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం డాక్టర్, వసుంధర కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, సారేలమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎంఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంసంగ్ సాల్వ్ ఫర్ టుమారో ఐదవ ఎడిషన్ ప్రారంభం

**విజయవాడ, మే 12, ప్రభాతవార్త :** 14-22 ఏళ్ల మధ్య వయస్సు గల యువత సామాజిక సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అభివృద్ధి చేయాలని విద్యా కార్యక్రమమైన శాంసంగ్ సాల్వ్ ఫర్ టుమారో ఐదవ ఎడిషన్‌ను ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిథులు తెలిపారు. ఏఐ లివింగ్, ఆరోగ్యం విద్య, పర్యావరణ పరిరక్షణ, క్రీడలుసాంకేతికత వంటి విభాగాల్లో వినూత్న ఆలోచనలను ప్రోత్సహిస్తామని, దేశవ్యాప్తంగా 100 నగరాల్లో డిజైన్ థింకింగ్ వర్క్‌షాప్స్, 2.4 లక్షల గంటలకు పైగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, దరఖాస్తులు మే 7 నుంచి జూలై 3 వరకు అందుబాటులో ఉంటాయయన్నారు.

## హైయర్ అప్లయెన్సెస్ నుండి స్పార్టన్ ఏఐ టవర్ ఏసీ

**విజయవాడ, మే 12, ప్రభాతవార్త :** ఏఐ క్లైమేట్ కంట్రోల్ 2.0 వంటి అధునాతన ఫీచర్లతో ఏఐ అట్మాక్స్ స్పార్టన్ ఏఐ టవర్ ఎయిర్ కండిషనర్‌ను ఆవిష్కరించినట్లు హైయర్ అప్లయెన్సెస్ ఇండియా హెడ్ ఎన్ఎస్ సతీష్ తెలిపారు. ఆధునిక గృహాల జీవనశైలికి అనుగుణంగా మేధస్సుతో కూడిన, పనితీరు, డిజైన్‌లతో ఖచ్చితమైన మరియు సాంకేతికత ఆధారిత గృహోపకరణాలను మేము నిర్మిస్తున్నామన్నారు.

## రోగుల ప్రాణాలను కాపాడే యోధులు నర్సులు

### సేవలో మానవత్వం... నర్సింగ్ వృత్తి గొప్పతనం

### అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా కొనియాడిన వక్తలు

**విజయవాడ, మే 12 (ప్రభాతవార్త):** రోగుల ప్రాణాలను కాపాడటంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని, వైద్యులతో సమానంగా నర్సులు కూడా అహర్నిశలు కష్టపడుతూ రోగులకు ధైర్యం, భరోసా కల్పిస్తూ చక్కని చిరునవ్వుతో ఆత్మీయతతో రోగాన్ని దూరం చేస్తున్నారని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడలోని కొత్త ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రిటైర్డ్ నర్సింగ్ సూపరింటెండెంట్ జి.అక్కమ్మ రూ. 50 వేలు అందించగా నర్సింగ్ అసోసియేషన్ ద్వారా మరో లక్షా యాభైవేలు సమకూర్చి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూనే జీజీహెచ్ ద్వారా అందించే వైద్య సేవల్లో 80 శాతానికి పైగా సంతృప్తి స్థాయి నమోదుకావడంలో నర్సుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఆసుపత్రితో పాటు నర్సింగ్ కళాశాల, వసతి గృహానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే ఇవి పరిష్కారమవుతాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా క్లిష్టమైన శస్త్రచికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించి రోగుల మన్ననలు పొందుతోందని, ప్రభుత్వ చొరవతో పాటు సీఎస్ఆర్, దాతల సహకారంతోనూ ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు చిరస్మరణీయమని, ఆమె చూపిన సేవా మార్గం నేటికీ నర్సింగ్ వృత్తికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మరింత మానవీయ దృక్పథంతో, ఆప్యాయతతో రోగులకు సేవలందించినప్పుడే ఆమెకు నిజమైన నివాళులు అర్పించినవారమవుతామని తెలిపారు. రాత్రీపగలు రోగుల్ని కంటికి రెప్పలా చూసుకుంటూ రోగాన్ని నయం చేసి ఇళ్లకు క్షేమంగా పంపిస్తూ నర్సులు ఆదరాభిమానాలు పొందుతున్నారని పేర్కొన్నారు.కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ వైద్య సేవల్లో నాణ్యత అత్యంత ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు, ఆరోగ్య ఆంధ్ర సాధనకు విశేష కృషిచేస్తోందని పేర్కొన్నారు. ఏ ఆసుపత్రిలో లేనివిధంగా ఇక్కడికి వచ్చే రోగులశాతం ఉంటోందని ఇక్కడ అందుతున్న నాణ్యమైన సేవలకు ఇది నిదర్శనమన్నారు. అన్ని విభాగాలూ



అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేసినప్పుడే ఈ లక్ష్యాన్ని చేరుకోగలమని పేర్కొన్నారు.

విశేష సేవలకు ఆత్మీయ సత్కారం:

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 35 మందిని గౌరవ అతిథులు సత్కరించారు. విధి నిర్వహణలో వీరు అందించిన సేవలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎ.ఏడుకొండలరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కృష్ణారావు, జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు క్షమాబేగం, కోశాధికారి కె.శివలీల, ఏపీ ఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షకార్యదర్శులు డీఎస్ఎన్ రెడ్డి, పి.రమేష్, నగరశాఖ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుక

**తిరువూరు, మే 12, ప్రభాతవార్త :** పట్టణం లోని ఎన్‌జిజివో హోమ్ నందు తిరువూరు తాలూకా గెజిట్ అండ్ నాన్ గెజిట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి నర్సులు చేసిన వీరోచిత సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అన్నారు.వైద్య వృత్తిలో డాక్టర్లకు ఏ మాత్రం తీసి పోనీ నర్సుల పాత్ర ఎంతో ప్రధాన మైనదని అయితే వృత్తిపరంగా సమాజంలో వీరికి తగిన గుర్తింపు లేకపోవటం విచారకరం అన్నారు.50ఏళ్ల క్రితం కరెంట్ సౌకర్యం లేని రోజుల్లో ఇంట్లో లాంతర్ల వెలుగులో డెలివరీ చేసిన నర్సుల త్యాగ నిరతి మరువలేనిదని పలువురు కొనియాడారు.ప్రపంచంలో నర్సింగ్ వృత్తిని చేపట్టిన ప్రథమ మహిళ ఇటలీకు చెందిన నైటింగేల్ స్ఫూర్తి దాయకసేవలను స్మరించుకోవడం కోసం ఆ మహనీయురాలి పుట్టిన రోజు మే 12వ తేదీని ప్రపంచ నర్సుల దినోత్సవంగా ప్రకటించటం జరిగిందన్నారు.అనంతరం నాలుగు మండలాలకు చెందిన నర్సులను తాలూకా ఎన్‌జిజిఓ అసోసియేషన్ వారు శాలువాలు కప్పి, మెమెంటోలు అందచేసి మర్యాద పూర్వకంగా



సత్కరించారు.సత్కారానికి సంతోషించిన పలువురు నర్సులు కృతజ్ఞతలు తెలియ చేస్తూ వృత్తిపరంగా తమ సేవలను గుర్తించిన తాలూకా ఎన్‌జిజివో అసోసియేషన్ వారికి ధన్యవాదములు తెలియచేశారు. ఏపిఎన్‌జిజిఓ అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా పశ్చిమ కృష్ణ శాఖ అధ్యక్ష కార్యదర్శులు డివి సత్యనారాయణ రెడ్డి, పొట్లూరి రమేష్‌ల ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ పిహెచ్‌సి వైద్యురాలు షేక్ రేష్మ బేగం, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారిణి తోట గాయత్రి నర్సుల సేవ ప్రాముఖ్యతను కొనియాడారు .తిరువూరు తాలూకా ఎన్‌జిజిఓ యూనిట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాతంగి ప్రకాష్‌బాబు, దద్దనాల రాంబాబు, ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు మిరియాల గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/2001 10:12 Page 1



# మహిళా గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరణ

## మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మే 12,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళా గ్రీవెన్స్ నిర్వహించి మహిళలు, దివ్యాంగులు, పేద కుటుంబాల నుంచి వినతిపత్రాలు



స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.గ్రీవెన్స్ లో బ్రాడీపేటకు చెందిన బి.సుభాషిణి ఆర్థిక వివాదంపై న్యాయం చేయాలని కోరగా, బట్టు ఉమా మహేశ్వరావు తన కుమారునికి దివ్యాంగుల కోటాలో ఉద్యోగావకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్.అగ్రహారానికి చెందిన ఆషా సంఘ సభ్యులు రూ.2 లక్షల రుణ సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.షేక్ హుస్సేన్ ఖాన్ వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, టీ.తిరుపతమ్మ ఉపాధి అవకాశం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఆకులవారి తోట ప్రాంతానికి చెందిన షేక్ ఖాదర్ బి తమ స్థలంలో ఉన్న ఎలక్ట్రిక్ పోల్ తొలగించాలని కోరగా, తుఫాన్ నగర్ మదర్సా ప్రతినిధులు ట్యాప్ కనెక్షన్, స్లాబ్ నిర్మాణానికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం చూపడమే గ్రీవెన్స్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి అర్జీపై స్పందించి సంబంధిత శాఖలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసిన కాశీనాథ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు విజయనగరంలో జరిగిన పోటీల్లో సాధించిన విజయాలను పంచుకున్నారు. రాష్ట్రంలోని 22 జిల్లాల నుంచి జరిగిన పోటీల్లో గుంటూరు పశ్చిమానికి చెందిన విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలు సాధించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో శారీరక, మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్న ఎమ్మెల్యే, విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న అకాడమీ నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# విజ్ఞాన్స్‌లో ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

**-సమాజ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత విద్యావేత్తకు విజ్ఞాన్ వర్సిటీ ఘన నివాళి**

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎన్‌టీఆర్ లైబ్రరీలో ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ చంద్రశేఖరరావు నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా రంగానికి, సమాజానికి ప్రొఫెసర్ చంద్రశేఖరరావు అందించిన విశిష్ట సేవలను స్మరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ చ ంద్రశేఖరరావు కుటుంబ సభ్యులు 27విభాగాలకు చెందిన మొత్తం 3,530 విలువైన పుస్తకాలను విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఎన్‌టీఆర్ లైబ్రరీకి అందజేయడం అభినందనీయమన్నారు. ఈ పుస్తక సంపద విద్యార్థులు, పరిశోధకులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ప్రొఫెసర్ చంద్రశేఖరరావు జ్ఞాన వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో పఠనాసక్తి, పరిశోధనా దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఈ కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతిక వనరులతో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేసి విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ చంద్రశేఖరరావు రాజకీయ శాస్త్రంలో విశిష్ట పండితుడిగా దేశ విదేశాల్లో అపార గౌరవం పొందారని పేర్కొన్నారు. బోధన, పరిశోధన, విద్యాసంస్థల నిర్మాణం వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యను సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనంగా భావించి వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకులయ్యారని కొనియాడారు. ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ స్థాపకాధ్యక్షుడిగా సేవలందించారని, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్ర విభాగాధిపతిగా, సామాజిక శాస్త్రాల



డీన్‌గా విశేష కృషి చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతిగా విద్యా విస్తరణకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆయన సేవలు ప్రశంసనీయమని, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌లో ఆసియా ప్రోగ్రామ్‌ల డైరెక్టర్గా పనిచేసి ఓపెన్, దూరవిద్యాభివృద్ధికి విశేషంగా దోహదపడ్డారని డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. విద్య, పరిశోధన, ప్రజాసేవల పట్ల ఆయనకున్న అంకితభావం భావితరాలకు ఆదర్శనమని అన్నారు. అనంతరం ప్రొఫెసర్ ఆర్‌వీఆర్ చంద్రశేఖరరావు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చంద్రశేఖరరావు కుమారుడు హైదరాబాదు లోని సప్లై చైన్ అండ్ ఇన్సురెన్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమణమూర్తి, అల్లుడు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సురెన్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ అడ్జసెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, విజ్ఞాన్స్ వర్సిటీ అడ్వైజర్, మాజీ డీజిపి మాలకొండయ్య, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, లైబ్రరీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జొన్న,మొక్కజొన్నలకు కనీస మద్దతుధర చెల్లించాలి

## వైకాపా సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి డిమాండ్

**దుగ్గిరాల, మే12,(ప్రభాతవార్త):** జొన్న,మొక్కజొన్న రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి జొన్న మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధరను పెంచాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం, దుగ్గిరాల మండలం ఈమని లోని నల్ల మేకల వారి పాలెం లో రైతులు పండించిన మొక్కజొన్నను పరిశీలించిన మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త,దొంతి రెడ్డి వేమారెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు కొమ్మినేని దుర్గాప్రసాద్.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, మొక్కజొన్న రైతును ఆదుకోండి, రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలి రైతు కష్టాలను అర్థం చేసుకుని ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటా రూ.2,400 కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ, మార్కెట్లో వ్యాపారులు కేవలం రూ.1,600 నుంచి రూ.1,700కే కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు క్వింటాకు సుమారు రూ.700 తక్కువ ధర రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఒక ఎకరానికి సుమారు 40 బస్తాలు మొక్కజొన్న పండితే రైతుకు రూ.28 వేల వరకు నష్టం వస్తోందని ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇప్పటికీ ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు క్వింటా 2400 రూపాయల మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్. మొక్కజొన్న పంట వేసే సమయంలోనే రైతులకు అవసరమైన యూరియా ఎరువును సరఫరా చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైంది రైతులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులను



రైతు పంటను ఆదుకోకపోతే ఏ ప్రభుత్వం ఎక్కువకాలం నిలబడినట్టు చరిత్రలో లేదని రైతు పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేదంటే రైతుల తరఫున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివ గోపయ్య, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాలరెడ్డి, తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్యలతో పాటు ధనుంజయ్, కొప్పుల శ్రీను, ప్రసాద్, పిల్లి ధర్మ రత్నం (ఈమని గ్రామ అధ్యక్షులు), శ్రీనివాస్ రెడ్డి (వీర్లపాలెం గ్రామ అధ్యక్షులు), దుళ్ళ బుజ్జి (కేఆర్.కొండూరు గ్రామ అధ్యక్షులు), నాగేశ్వరావు (పేరకలపూడి గ్రామ అధ్యక్షులు), జార్జి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ త్వరలో ప్రారంభం

**-రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి**
**-ఓటర్ల జాబితా పక్కాగా తయారు చేయడమే లక్ష్యం**
**-ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ధీరావత్ దుర్గాబాయి**

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** ఓటర్ల జాబితాకు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) త్వరలో ప్రారంభం అవుతుందని, అన్నీ రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి, జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ధీరావత్ దుర్గాబాయి కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం అన్నీ రాజకీయ పార్టీల



నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం బిఎల్వోలు ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 57శాతం మ్యాపింగ్ పూర్తయినట్లు చెప్పారు. 2002,2025ఓటర్ల జాబితాలను పరిశీలించి ఈ మ్యాపింగ్ చేస్తున్నట్లు చెప్పారు. 2002లో ఓటర్ల జాబితాలో ఉన్న వ్యక్తులు 2025లో ఉన్నారా..?లేదా..? లేకపోతే వీరు ఎక్కడ ఉన్నారనే విషయాలను త్వరలో ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రధానోద్దేశం ఓటర్ల జాబితాను నూరుశాతం పక్కాగా, ఎలాంటి తప్పులకు తావులేకుండా తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. ఇందుకు అన్నీ రాజకీయ పార్టీల నాయకులు బిఎల్వోలతో పాటు బిఎల్యేలను కూడా పంపినట్లయితే నూరుశాతం జాబితాను పక్కాగా తయారు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ షేక్ కరీముల్లా, మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, కంప్యూటర్ ఆపరేటర్లు సయ్యద్ లాల్, షేక్ సిరాజుద్దీన్, రాజకీయ పార్టీల నాయకులు మాదల వెంకటేశ్వరరావు, షేక్ కరీముల్లా, గోవాడ వెంకటకృష్ణారావు, గోపిశెట్టి వాసు, చింతలపూడి మురళీకృష్ణ తదితరులున్నారు.

# రెండో అడిషనల్ సీనియర్ న్యాయమూర్తి రాజశేఖర్‌కు బార్ అసోసియేషన్ సత్కారం

**తెనాలి మున్సిపాలిటీ, మే12,(ప్రభాతవార్త):** తెనాలి రెండో అదనపు సీనియర్ న్యాయమూర్తి పి. రాజశేఖర్,గుంటూరులోని జిల్లా న్యాయస్థానానికి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పై బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని, మంగళవారం తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనసత్కారం నిర్వహించారు. ముందుగా సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, న్యాయమూర్తి రాజశేఖర్ కి పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం తెనాలి



బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారాం మాట్లాడుతూ, న్యాయమూర్తి రాజశేఖర్ గతంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసే సందర్భంలో సమయపాలనను మించి తన బాధ్యతలు నిర్వర్తించే వారిని న్యాయవాదుల వాదనలు కక్షిదారుల వాదనలను పరిగణనలోకి తీసుకొని సమర్థవంతమైన తీర్పులిచ్చారని, అదేవిధంగా రెండో అదనపు సీనియర్ న్యాయమూర్తిగా క్రిమినల్ కేసుల్లో త్వరగా నిర్ణయం తీసుకుని,కక్షిదారులను న్యాయవాదు లను, ఎవ్వరిని నొప్పించని విధంగా తీర్పులిచ్చే వారిని, న్యాయమూర్తిగా చాలా సున్నిత మనస్తత్వంతో కలిగి, యువన్ న్యాయవాదులకు మార్గదర్శకంగా నిలిచిన వ్యక్తి అని,ఎవ్వరిని నొప్పించని మనస్తత్వం ఆయన సొంతమన్నారు.సీనియర్ మహిళా న్యాయవాది ఎం.ఎల్.జగదీశ్వరాంబ మాట్లాడుతూ,న్యాయమూర్తి రాజశేఖర్, జూనియర్ న్యాయవాదులకు విలువైన సలహాలు అందించేవారని,భవిష్యత్లో మళ్ళీ తెనాలి కోర్ట్ కి న్యాయమూర్తిగా రావాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం న్యాయమూర్తి రాజశేఖర్ మాట్లాడుతూ,న్యాయమూర్తిగా పదోన్నతి పొందానంటే,ఇక్కడ ఇచ్చిన తీర్పుల ఆధారంగానే అని, కేసులు సత్వరపరిష్కారం చేయటంలో గానీ,లోక్ అదాలత్ ల ద్వారా కేసులు పరిష్కారం చూపించటంలో జిల్లాలో రెండోస్థానం రావటానికి చేసిన కృషికి గుర్తింపుగా,ఈరోజు పదోన్నతి పొంది గుంటూరు కు బదిలీ అయిందని,ఉద్యోగి జీవితంలో బదిలీలు సాధారణమని,ఇక్కడ న్యాయవాదులందరూ వృత్తిపరంగా సహకరించారని, అందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారాం, ఉపాధ్యక్షురాలు తాడిబోయిన శ్యామలాదేవి, జనరల్ సెక్రటరీ అప్పల కిషోర్, జాయింట్ సెక్రటరీ అడకా వెంకటేశ్వరరావు, కోశాధికారి పి.బేబీ సుశీల, ఇతర సభ్యులు చిట్టా శారద, అంజనీకుమారి, షేక్ రిహానా, పలువురు సీనియర్ న్యాయవాదులు జన్ను శశి కుమార్,వి.సాగర్, దుర్గాప్రసాద్,వై.రమేష్ ఇతర జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమ్మస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్ ఆధునీకరణా..? పొడిగింపా..?

**పెదనందిపాడు, మే 12,(ప్రభాతవార్త) :** గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగింపు పనులు ప్రారంభిస్తామని, ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమేనని, అయితే, గుంటూరు ఛానల్ ఆధునీకరణా? పొడిగింపా? అనే వివరణ ఇవ్వాలని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశంలో రామారావు పాల్గొని మాట్లాడారు. సమావేశానికి మండల నాయకులు కందుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల సదస్సులో, గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు ప్రారంభిస్తామని ప్రకటించారని, మరో వైపు ప్రజాప్రతినిధులు ,గుంటూరు ఛానల్ ఆధునీకరణ చేస్తామని ,నిధులు కేటాయిస్తామని ప్రకటిస్తున్నారని, రెండు పనులు పూర్తి కావాలంటే ,కనీసం 700 కోట్లు అవసరమవుతాయని చెప్పారు. ప్రస్తుతం 7 గ్రామాలకి నోటిఫికేషన్ ఇచ్చారనీ, మిగిలిన గ్రామాలకు కనీసం నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా, గ్రామసభలు జరుపుకుండా, రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా, పొడిగింపు పనులు ఎలా ప్రారంభిస్తారని,దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరారు..

**వర్షాకాలంలో..**

గుంటూరు ఛానల్ కు అనేక చోట్ల గండ్లు పడి, పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయని ,ప్రభుత్వం స్పందించి కట్టలను పటిష్టం చేయాలని, దీని




కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని ,కాకుమాను మండలంలో కొండపాటూరు వద్ద నల్లమడకు పడిన గండిని వెంటనే పుడ్చి వేయాలని కోరారు. సి.పి.ఎం. మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ, మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలోని అర్హులైన పేదలందరికీ, ఇళ్ల స్థలాలు ఇచ్చి, పట్టాలు మంజూరు చేయాలని ఈ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు,ఫణిదపు భువనేశ్వరి, నల్లమోతు రాజేంద్ర ,కాపు వెంకట సుబ్బారావు లు పాల్గొన్నారు.

# పండ్ల దుకాణాల్లో రసాయనాలు వాడితే కఠినచర్యలు

తెనాలి మున్సిపాలిటీ మే12(ప్రభాతవార్త): పండ్ల దుకాణదారులు ,రసాయనాలతో కాయలు పండిస్తే కఠినచర్యలు తీసుకుంటామని,మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసుబాబు, దుకాణదారులను



హెచ్చరించారు.మంగళవారం పట్టణంలోని మామిడి కాయల కావు దుకాణాలను పరిశీలించారు. మామిడికాయలను పండించేందుకు కార్బైడ్ ఇతర రసాయనాలను వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.దుకాణాల వద్ద వచ్చే చెత్తను రోడ్లపై ,ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని అన్నారు. చెత్తను, ఇతర వ్యర్థాలను రోడ్లపై వేస్తే అపరాధ రుసుము విధించడం జరుగుతుందని హెచ్చరించారు. దుకాణదారులు పురపాలక సంఘం నుండి తప్పక లైసెన్స్ పొంది ఉండాలని, లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఎంహెచ్ఓ వెంట శానిటరీ సెక్రటరీ ఎ.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన తెదేపా నేతలు

**తెనాలి,మే12(,ప్రభాతవార్త):** మానవత్వమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం,పిడపర్రు గ్రామానికి చెందిన యేమినేని నాగలక్ష్మి వైద్య చికిత్స కోసం,తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్,మాజీ మంత్రి, శాసనమండలి



సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి లెటర్ ఆఫ్ క్రెడిట్ నుంచి రూ.1,49,443/ మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి, మంగళవారం బాధిత కుటుంబానికి 1,49,443/ ల చెక్కును, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దుస్,తెనాలి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ లు అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి బాధితకుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన గూడవల్లి

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌ను పొన్నూరు పట్టణానికి చెందిన పీపుల్స్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు, హ్యూమన్ రైట్స్ సభ్యుడు గూడవల్లి గంగాధరరావు న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ సామాజిక వర్గానికి




చెందినవారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారిరువురు చర్చించారు. ఎస్సీల అభ్యున్నతికి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గూడవల్లి సూచించారు. ఎస్సీ కమిషన్ పల్లెల్లో పర్యటించి ఎస్సీ సామాజిక వర్గానికి ఏమేరకు న్యాయం చేసేందుకు అవకాశం ఉంటుందో, అందుకు సంబంధించిన మార్గాలను అన్వేషించేవిధంగా కమిషన్ పనిచేయాలని కోరారు.

# సేవా కార్యక్రమాలే జనసేన ధ్యేయం

**-నియోజకవర్గ అధికార ప్రతినిధి వల్లంశెట్టి శ్రీధర్**

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలు నిర్వహించడమే జనసేన పార్టీ ధ్యేయంగా ముందుకు సాగుతుందని జనసేన పార్టీ



నియోజకవర్గ అధికార ప్రతినిధి వల్లంశెట్టి శ్రీధర్ తెలిపారు. స్థానిక సహస్రలింగేశ్వరస్వామివారి దేవాలయంలో హనుమజ్జయంతిని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులందరికీ చల్లని మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు యరసాని నాగభూషణం, నాయకులు చందు శివనాగేశ్వరరావు, నారాయణ, సురేష్, మాదాసు అప్పారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయస్వామికి పట్టు వస్త్రాల బహూకరణ

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి వారికి దేవాలయం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ చీమకుర్తి నాగ భూషణం (అచ్చియ్య) పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏడాది హనుమజ్జయం తిని పురస్కరించుకొని పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అందులో భాగంగా పట్టు వస్త్రాలను సమర్పించినట్లు చెప్పారు.



అదేవిధంగా సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలోని ఇతర ఆలయాలకు కూడా విశేష కార్యక్రమాలప్పుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తూ ఉంటున్నట్లు అచ్చియ్య తెలిపారు. స్వామివారిపై అచంచల భక్తి విశ్వాసాలు ఉన్నాయని అందుకే తన వంతుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# హనుమాన్ శోభాయాత్రతో పులకించిన భక్తులు

**తెనాలి మే12,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర మంగళవారం సాయంత్రం, అంగరంగ వైభవంగా,ఎంతో శోభాయమానంగా నిర్వహించారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర,మంగళవారం సుల్తానాబాద్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి బోస్ రోడ్డు లోని చిట్టి



ఆంజనేయస్వామి దేవస్థానం వరకు నిర్వహించిన ఈ శోభాయాత్రలో, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీ ఆంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ శోభాయాత్రలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ శోభాయాత్రలో పెద్ద ఎత్తున హిందూ సోదరులు పాల్గొని, జై శ్రీరామ్ నినాదాలతో, పెద్ద ఎత్తున భక్తులు చిన్నారులు కాషాయ జాతీయ జెండాలు చేత భూమి జై శ్రీరామ్, జై హనుమాన్ అనే నినాదాలతో పట్టణంలోని పురవీధులు మార్మోగిపోయాయి. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీభక్త ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం

**తెనాలి మే12(ప్రభాతవార్త):** హనుమజ్జయంతి పర్వదిన సందర్భంగా మంగళవారం సుల్తానాబాద్ లోని శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానం నందు శ్రీ భక్త ఆంజనేయ స్వామివారికి పంచామృతాభిషేకమువిశేష పూజ కార్యక్రమం అనంతరం హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.పట్టణంలోని అన్ని



దేవాలయాల్లో ఉదయం 6 గంటల నుండే ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భక్తుల సమక్షంలో స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకములు మరియు (ఆకుపూజ) నిర్వహించబడ్డాయి. రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించిన ఆలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.నిర్వాహకుల సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా హనుమజ్జయంతి వేడుకల ముగింపు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.రంగురంగుల పుష్ప అలంకరణల మధ్య భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసరాలు హనుమ నామస్మరణతో మారుమోగింది.



# భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి వేడుక

**నందూరు(పొన్నూరు), మే 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్తాంజనేయ స్వామివారి 83వ జయంతి కళ్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్దలతో, శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. హనుమత్‌పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ పరిచారకత్వంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హనుమజ్జయంతిని పురస్కరించుకొని ప్రపత్తాంజనేయస్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శత సహస్ర నాగవల్లీ దళములచే(తమలపాకులు) అర్చనలు చేశారు. సువర్చలా సమేత ప్రపత్తాంజనేయస్వామి వారికి మంగళ స్నానాలు, అభిషేకాలు, అమ్మవారిని, అయ్యవారిని పెండ్లికుమారునిగా చేసే వేడుక నిర్వహించారు. రాత్రికి ఎదరుకోలోత్సవం, కళ్యాణోత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా పేర్లు నమోదు చేసుకొన్న ఉభయదాతల పేర్ల మీద



గోత్రనామార్చనలు నిర్వహించారు. వల్లూరు శ్రీనివాసశర్మ శ్రీ హనుమజ్జన్మకథను వివరించారు. భక్తులచే శ్రీ లలితా, విష్ణు సహస్రనామ పారాయణలు జరిగాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా హనుమత్‌పీఠం సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటాం

**-బ్లడ్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్**

**పొన్నూరు, మే 12,ప్రభాతవార్త:** మన పొన్నూరు బ్లడ్ వెలే ఫ్ర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎప్పుడూ ముందుంటామని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ చెప్పారు. స్థానిక వీరాంజనేయస్వామి దేవాలయం



హనుమజ్జయంతిని పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ చేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా రక్తదానాన్ని నిర్వహించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేస్తున్నామనే సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజన్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాక్ మారమ్మత్తులు దృష్ట్యా మల్లెపాడు రైల్వేగేట్ మూసివేత

**తెనాలి, మే12,(ప్రభాతవార్త):** అత్యవసర ట్రాక్ మరమ్మత్తుల పనులు నిమిత్తం తెనాలిచెన్నై రైలు మార్గంలోని మల్లెపాడు రైల్వే గేటును తాత్కాలికంగా మూసివేశారు. మే 12వ తేదీ ఉదయం 5 గంటల నుండి 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు 8 రోజులపాటు ఈ రైల్వే గేట్ ద్వారా రహదారి రాకపోకలు అంతరాయం ఏర్పడుతుందని కావున ప్రజలు




ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాల్సిందిగా రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సబ్సిడీ యంత్రాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**కొల్లూరు,మే 12,(ప్రభాతవార్త):** రైతులు సబ్సిడీపై వ్యవసా యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కొల్లూరు ఈఓ బుష్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఏవో మాట్లాడుతూ రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి మే 19 చివరి తేదీ అన్నారు. 23 నుండి 25వ తేదీ లోపు లాటరీ విధానం ద్వారా జాయింట్ కలెక్టర్ ఎంపిక చేస్తారన్నారు. మే 25 నుంచి జూన్ 9 లోపు ఎంపికైన రైతులు సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని రైతు ఖాతా నుంచి కంపెనీకి చెల్లించాలన్నారు. జూన్ 26 లోపు కంపెనీ వారు రైతులకు యంత్ర పరికరాలను సరఫరా చేస్తారన్నారు. కావున మండలంలో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించిన కొల్లూరు వాసులు

**కొల్లూరు,మే 12,(ప్రభాతవార్త) :** హల్లెల్ నగర్ కు చెందిన కంచర్ల విజయ బాబు మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ను కుమార్తెలు యాండ్రపాటి సువర్ణ రత్నం, కొల్లూరు కు చెందిన వారు సాధించినట్లు కందుల శ్రీనివాస్, శ్యామల పిల్లలు నయనశ్రీ,



వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి. విజయవాడ మోనికా, మహిమశ్రీ, రాజశేఖర్‌లు ఒకే లోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆవరణలో కుటుంబానికి చెందిన వారు గిన్నిస్ వరల్డ్ అగస్టిన్ మాట్లాడుతూ కీ బోర్డు ను గంటల రికార్డులో చోటు సంపాదించారన్నారు. వీరిని పాటు ఆపకుండా వాయిస్తూ కొల్లూరు సంజీవ గ్రామ పెద్దలు, పలువురు అభినందించారు.

# గ్రామ గ్రామాన ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు

**పెదనందిపాడు 12 (ప్రభాతవార్త) :** పెదనందిపాడు లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారికి మంగళవారం హనుమత్ జయంతి సందర్భంగా. ఆలయ అర్చక స్వాములు వేదాంతం సత్యనారాయణ చార్యులు వెంకట హనుమంత ఆచార్యులు ఆధ్వర్యంలో శతావధాని నారాయణ బాలసుబ్రమణ్యం నేత్రత్వంలో వీరాంజనేయ స్వామికి పంచామృత అభిషేకాలు నాగవల్లి దళాలతో సహస్ర నామాచార్యులు అత్యంత వైభవంగా



ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయంలో వేంచేసి ఉన్న ప్రసన్నాంజనేయ స్వామికి ఆలయ అర్చకులు వేదాంతం వెంకట తిరుమల శేష సాయి కమిటీ వారి ఆధ్వర్యంలో కూని శెట్టి శ్రీనివాసరావు లక్ష్మీ పద్మజ దంపతుల చే విశేష పూజా కార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహించారు వివిధ భక్త భజన సమాజాలచే108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించారు.

# రిక్షా కార్మికుల ఆధ్వర్యంలో హనుమత్ జయంతి వేడుకలు

**పెదనందిపాడు మే 12, (ప్రభాతవార్త):** పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో రిక్షా కార్మికుల ఆధ్వర్యంలో నిర్మించి . గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి చెందిన ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం హనుమత్ జయంతి సందర్భంగా. సంఘ సేవకులు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు రావి శివరామకృష్ణయ్య సహకారంతో అర్చకులు మారుతి శర్మ



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత రావి శివరామకృష్ణయ్య తో పాటు. పలువురు గ్రామ ప్రముఖులు. రిక్షా కార్మికులు. నెట్టుడు ఫ్రూట్స్ బండికార్మికులు పాల్గొన్నారు. దాత సహకారంతో భక్తులకు పెద్ద ఎత్తున పులిహార. దద్దోజనం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నాగులపాడులో పిచ్చి చెట్లతో పెరిగిన ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

**పెదనందిపాడు ,మే 12, (ప్రభాతవార్త) :** పెదనందిపాడు ,నాగులపాడు గ్రామాలకు చెందిన పేదలకు సుమారు 6 యకరాల ఇరవై సెంట్ల భూమిలో 235 మందికి , ఒక్కొక్కరికి, సెంటున్నర చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఆ స్థలాలను సి.పి.ఎం. ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షతన మంగళవారం సందర్శించినది. ఈ సందర్భంగా రామారావు విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ, గత ప్రభుత్వం నాగులపాడు రెవెన్యూ పరిధిలో, పేదలకు, ఇళ్ల స్థలాలు ఇచ్చారని, వేసిన లే అవుట్లు అడవిని తలపుంచే విధంగా, అడవి తుమ్మ చెట్లు మొలిచాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి ,హౌసింగ్ కాలనీలోని, లే అవుట్లను శుభ్రం చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు, ఇస్తామని వాగ్దానం చేసిందని, ఆ వాగ్దానాన్ని ,నిలబెట్టుకోవాలని కోరారు. సి.పి.ఎం.



మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ, గ్రామాలలో దళితుల స్మశానాలకు చుట్టూ, ప్రహరీ గోడలు నిర్మించాలని, స్మశానాలు నిండిపోయాయని, అదనంగా భూములను కేటాయించాలని కోరారు. మండలంలో, రోడ్లు ,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. వీటికి నిధులు కేటాయించి, బాగు చేయాలని కోరారు .హౌసింగ్ కాలనీ పరిశీలించిన వారిలో ,ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు,కందుల శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర ఉన్నారు.

# శ్రీఆంజనేయం...ప్రసన్నాంజనేయం

**వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు**

**స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయాల్లో క్రిక్కిరిసిన భక్తులు**

**స్వామి నామంతో హోరెత్తిన ఆలయాలు**

కొల్లిపర,మే 12 ప్రభాతవార్త: హనుమజ్జయంతి ఉత్సవాలు కొల్లిపర మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో శ్రీఆంజనేయ స్వామికి ఉదయం విశ్వక్సేన పూజ,పుణ్యాహావచన వంటి కార్యక్రమాలు జరిగాయి.అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ఆద్వర్యంలో జరుగుతున్న



ఉత్సవాలల్లో బాగంగా స్వామివారి ఎత్తున గంగ,శింధూరంతో ప్రత్యేకపూజలు కన్నుల పండుగగా కొనసాగాయి.అనంతరం 108 సార్లు హనుమాన్‌సాలిసా పారాయణ నిర్వహించారు.మంత్రపుష్పంతో స్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక పూజలు జరిగాయి.భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్దలతో పూజలు చేసారు.అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేసారు.సాయంత్రం హనుమత్ వైభవం గురించి ప్రవచనం చేసారు.అరటి పుష్పాలతో, స్వామి వారికి విశేష పూజలు,మంత్ర పుష్పం కార్యక్రమాలు జరిగాయి.తీర్ధప్రసాద వినియోగం, తరువాత భజన కార్యక్రమాలతో ఆలయం హోరెత్తించారు.హనుమజ్జయంతి పురస్కరించుకుని దేవాలయాలు విద్యుత్ కాంతులతో దగదగ మెరిసాయి.ఇదేవిధంగా కొల్లిపర కరకట్టపై ఉన్న శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో అర్చకులు పరాశరం సీతారామాచార్యులు,పోగుల రామలింగేశ్వ శర్మ,భక్తులు పాల్గొన్నారు.

**అడరోడ్డు సెంటరులో...**శ్రీఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.దేవాలయ చైర్మన్ అడపా నారాయణరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఉత్సవాలలో శ్రీఆంజనేయ స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అత్తోట ,తూములూరు,శివలూరు,హనుమాన్‌పాలెం గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యి స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్ధప్రసాదాలు స్వీకరించారు.స్వామి వారిని దర్శించుకోవటానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేసారు.

**కొల్లిపర లైబ్రరీ సెంటరులో...**శ్రీఆంజనేయస్వామికి భక్తులు హారతులు పట్టారు.పూజలు చేసారు.భజనలతో శ్రీఆంజనేయం..ప్రసన్నాంజనేయం నామంతో హోరెత్తించారు.చలువ పందిళ్లలో భక్తులు అన్నదానం చేసారు.ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకంతో పేదల ఆర్ధిక పరిస్థితి మెరుగు : ఎపిఓ వెంకయ్య

**కొల్లిపర,మే 12 ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకం ద్వారా నిరుపేదల ఆర్ధిక పరిస్ధితి మెరుగుపడే అవకాశం ఉందని ఎపిఓ వెంకయ్య అన్నారు.ఆదివారం మండల పరిధిలోని దావులూరుపాలెం, దావులూరు ,హనుమాన్‌పాలెం,కొల్లిపర,అన్నవరం తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ పేదప్రజలకు ఉపాధి కల్పించటానికే ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు.కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**డిఎం హెచ్‌ఓ డా.విజయలక్ష్మి**

వట్టిచెరుకూరు, మే12, ప్రభాతవార్త : హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా గుంటూరు ముత్యాలరెడ్డి నగర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ. శ్రావణ బాబు, డిపిఎమ్‌ఓ డాక్టర్ కె. సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న హెచ్పివీ వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సమర్ధవంతంగా నివారించవచ్చని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఈ వ్యాక్సిన్‌కు వేల రూపాయలు ఖర్చవుతుండగా, ప్రభుత్వ వైద్య శాలల్లో దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. కావున అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.14 ఏళ్ల వయస్సు గల బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయనున్నట్లు వివరించారు. అర్హులైన బాలికలు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని అందించి, అన్ని పనిదినాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా తీసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రవేట్ ఆసుపత్రులకు దీటుగా క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించి రోగుల మన్ననలు పొందుతున్నారని చెప్పారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాధనలో భాగంగా వైద్య సేవలో నాణ్యత అత్యంత ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య ఆంధ్ర సాధనకు విశేష కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రోగుల ప్రాణాలను కాపాడుటంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని, వైద్యులతో సమానంగా నర్సులు కూడా అహర్నిశలు కష్టపడుతూ రోగులకు ధైర్యం, భరోసా కల్పిస్తూ చక్కని చిరునవ్వుతో, ఆత్మీయతతో రోగాన్ని దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకువచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు చిరస్మరణీయమని, ఆమె చూపిన సేవామార్గం నేటి నర్సింగ్ వృద్ధికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని కొనియాడారు. ప్రత్యేకంగా అత్యవసర పరిస్థితులు, క్లిష్ట సమయాల్లో నర్సులు చూపించే అంకితభావం, సహనం, సేవా దృక్పథం సమాజానికి ఆదర్శమని తెలియజేశారు. రోగులు త్వరగా కోలుకోవటంలో నర్సుల సంరక్షణ, మానసిక ధైర్యం ఎంతో ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితిల్లో ప్రాణాలను తెగించి రోగులకు సేవలందించిన నర్సుల త్యాగాలను సమాజం ఎన్నటికీ మరువదని వెల్లడించారు. అనంతరం హెచ్ వి మహాలక్ష్మిని శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిపిఓ బి. సైమన్, డాక్టర్ పెనుమాక అరుణ్ తేజ, హెల్త్ సూపర్వైజర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బలసాని

**వట్టిచెరుకూరు, మే 12, ప్రభాతవార్త :** గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ రోడ్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామివారి దేవస్థానం నందు మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బలసాని కిరణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ 88వ జయంతి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బలసాని పాల్గొని పూలహారాలతో, తులసి మాలాలతో, ఆకు పూజలతో శ్రీ హనుమంతుని ప్రత్యేకంగా అలంకరించి జై హనుమాన్ అనే నినాదంతో పూజలు చేశారు. అనంతరం హనుమాన్ చాలీసా పఠనం, రామనామ జపం గావించారు. శ్రీ హనుమంతుడికి టెంకాయ కొట్టి మ్రొక్కు తీర్చుకున్నారు. హనుమంతుని తలచుకున్న ప్రతిసారి ధైర్యం, బలం పెరుగుతుందని వివరించారు. లోక కళ్యాణం కోసం జరిపిన ఈ విశేష పూజలలో భాగంగా ముందుగా దేశం శాంతి, సౌభాగ్యాలలో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలిగి, వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని స్వామివారికి విన్నవించినట్టు తెలియజేశారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి వారికి ఆయాసూక్తులతో పంచామృతాభిషేకం, జలాభిషేకం జరిపించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అభయాంజనేయ స్వామివారి దేవస్థాన పాలకవర్గ సభ్యులు, మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# మా సంగతి తేల్చాకే అధ్యాపక పోస్టులను భర్తీ చేయండి

**- వీసి, రిజిస్ట్రార్‌లకు కాంట్రాక్ట్ యూనియన్ వినతి**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే12, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా విధులు నిర్వహిస్తున్న తమకు న్యాయం చేశాకే రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ముందుకు వెళ్ళాలని ఏఎన్‌యు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ యూనియన్ నాయకులు మంగళవారం వీసి ఆచార్య గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం లను కలసి వినతిపత్రం అందజేశారు. మేము ఆలిండియా నోటిఫికేషన్, 5గురు సభ్యుల సెలక్షన్ కమిటీ ద్వారా ప్రతిభ ఆధారంగా అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా ఉద్యోగాలు పొందామన్నారు. ఇప్పటికీ 16 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తమకు పాలకమండలి ఆమోదం కూడా ఉందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జాబ్ కాలెండర్ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలనే ఆలోచన చేస్తునట్లు పేర్కొన్నారు. పోస్టుల భర్తీకి ముందుగానే జీఎం ఎంఎస్ నెంబరు 24ప్రకారం యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము ప్రస్తుతం పనిచేస్తున్న విభాగాల్లో ఉన్న పోస్టులను తమకే కేటాయించాలని కోరారు.



ఆతరువాత మిగిలిన ఖాళీలను రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసుకోవాలని కోరారు. వినతిపత్రం అందుకున్న అధికారులు మీ వినతిని ప్రభుత్వం దృష్టికి, తీసుకెళ్ళాలని సూచించారు. యూనియన్ అధ్యక్షుడు డా. సి.హెచ్.తిరుమలరావు, వైస్ ప్రెసిడెంట్ రవిలు తమకు న్యాయం చేయాలని, పోస్టుల భర్తీలో తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆతరువాతనే అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని హెచ్ఆర్‌డి మంత్రి నారా లోకేష్‌కు, ప్రిన్సిపల్ సెక్రటరి కోన శశిధర్‌కు విన్నవించారు.

# ఏఎన్‌యులో ముగిసిన విభాగాల బిఓఎస్ సమావేశాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే12,ప్రభాతవార్త:** ఏఎన్‌యులో శాశ్వత అధ్యాపక పోస్టులభర్తీకి కీలకంగా ఉన్న బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాలు మంగళవారం ముగిసింది. విభాగాల వారీగా జరిగిన ఈ సమావేశాల్లో అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్ పోస్టులకు అవసరమైన అర్హతలపై నిర్ణయం తీసుకున్నారు. అన్ని విభాగాలు ఆ నివేదికలను రిజిస్ట్రార్ కార్యాలయానికి అందజేశారు.

# న్యాయశాస్త్రంలో పీహెచ్‌డి ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే12, ప్రభాతవార్త:** ఏఎన్‌యు న్యాయశాస్త్ర విభాగంలో ఫ్రం జుడీషియల్ లెగసీ టూ లెజిస్లేటివ్ రిఫార్మ్: యాన్ ఎనలిటికల్ స్టడీ ఆఫ్ ద ఇంటప్రెటేషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండర్ ద ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్ 1947 అండ్ ఇట్స్ రీడెఫినెషన్ ఇన్ ద న్యూ లేబర్ కోడ్స్ అనే అంశంపై వి.ఎస్.పార్ధిబన్ పీహెచ్‌డి పూర్తి చేశారు. పార్ధిబన్‌కు పరిశోధనలో పర్యవేక్షకులుగా డాక్టర్ సి.హెచ్.సుధాకర్‌బాబు వ్యవహరించారు. పార్ధిబన్ ఇప్పటికే 5 పీహెచ్‌డిలు చేశారు. ఇది అరోది కావడం విశేషం.

# పోస్కో కేసులో ప్రధాన నిందితుడు బండి సాయి బగీరధను తక్షణమే అరెస్ట్ చేయాలి

**గుంటూరు విద్య మే 12 ప్రభాతవార్త :** పోస్కో కేసులో ప్రధాన నిందితుడు బండి సాయి భగీరథులు చేయాలని దళిత బహుజన పార్టీ ( డి బి పి) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి. డీజీపీ లను డిమాండ్ చేసారు .ఈ సందర్భంగా ఆయన పార్టీ కేంద్ర కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ. నిందితుడు కేంద్ర మంత్రి కావడం తో ఈ కేసు నుండి రక్షించడానికి విదేశాలకు తరలించడం వెనుక సీఎం. రేవంత్ రెడ్డి హస్తం ఉన్నదని ఆరోపణలు చేసారు. పోస్కో కేసు బయటకు రావడం తోనే నిందితుడిని దేశం నుండి జంప్ కావడానికి కేంద్ర రాష్ట్ర హోమ్ శాఖ లు సహకారం చేశాయని ఆరోపించారు . ప్రస్తుతం ఈ కేసు విచారణ కోసం సిట్ వి చారణ ఏర్పాటు చేశామన,



నిందుతుడు ని పట్టుకుంటామని పోలీస్ అధికారులు సీఎం. రేవంత్ రెడ్డి నాటకాలు ఆడుతున్నారని విమర్శలు చేసారు. తెలంగాణ లో హత్యలు అత్యాచారం దాడులు బహిరంగాను మర్డర్ లు కిడ్నప్ లు దొంబిలు నిరంతరం జరుగుతున్న రాష్ట్ర హోమ్ శాఖ నిర్లక్ష్యం ఉన్నారని సీఎం. విఫలం చెందారిని పోలీస్ స్టేషన్ లు సెటిల్మెంట్ అడ్డాలు గా మారిపోయాయని శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పినాయని కృష్ణ స్వరూప్ ఆందోళన వ్యక్తం చేసారు. నిందితులు పేదవారు. లేదా దళితులు ఐతే ఈ పాటికి ఎన్కౌంటర్ పేరుతో చంపేసేవారని, ప్రస్తుతం నిందితుడు కేంద్ర మంత్రి కొడుకు కావడం తో కనీసం అరెస్ట్ కూడా చేయటం లేదన్నారు. పోస్కో కేసులో నిందితుడిని విదేశాలకు తరలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కూడా అదుపులో తీసికొని విచారణ చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర హై కోర్టు చీఫ్ జస్టిస్ వారు తక్షణమే జోక్యం చేసికోవాలని ప్రజల ధన,మాన,ప్రాణాలను కాపాడాలని కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర నాయకులు పి. మోహన్ రావు. మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా. దేవేందర్. పార్టీ హైదరాబాద్ సిటీ నాయకులు చిప్పరి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు వేసవిలో ఉచితంగా ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు

**తెనాలి, మే12,(ప్రభాతవార్త):** వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులకు భక్తితత్వం, భగవద్గీత సారాంశం, నీతి కథలపై ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి 10:30 వరకు ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహించబడుతాయని, రామలింగేశ్వరపేటలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి హరిప్రసాద్ తెలిపారు. మంగళవారం దేవస్థాన ప్రాంగణంలో శిక్షణ తరగతులకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మే 13వ తేదీ బుధవారం నుండి మే 30వ తేదీ శనివారం వరకు



ప్రతిరోజు చిన్నారులకు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని కావున తెనాలి పట్టణం పరిసర ప్రాంతాల నుండి విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈవో హరిప్రసాద్ కోరారు.ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను విద్యార్థులకు చిన్నతనం నుండే శిక్షణ ఇవ్వటం ద్వారా వారిలో సమాజం పట్ల బాధ్యత, క్రమశిక్షణ కలిగిన జీవితం అలవర్చుకోవటం, ఆధ్యాత్మికత వైపు అడుగులేయటం లాంటి జీవన శైలిని ఏర్పరచుకోగలుగుతారని, ఆవిధమైన మార్పును వారిలో తెచ్చేందుకు చిన్నతనం నుండే ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రచారం చేయాలన్నారు.

# ఏఎన్‌యు ఫార్మశీ కళాశాలలో చోరీ యత్నం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే12, ప్రభాతవార్త:** ఏఎన్‌యు ఫార్మశీ కళాశాలలో చోరీ యత్నం జరిగింది. కళాశాలకు ఉన్న రెండు గేట్లలో ఒక గేటు (గ్రిల్స్)కు ఉన్న తాళం పగులగొట్టి లోపలికి వెళ్ళి ల్యాబ్ రూము లలో చొరబడినట్లు తెలిసింది. రెండో శనివారం, ఆదివారం వర్సిటీకి సెలవులు కావడంతో కళాశాల మూసివేశారు.సెలవులను ఆసరాగా తీసుకున్న దొంగలు ఫార్మశీ కళాశాలలో చోరీకి ప్రయత్నం చేశారు. సెలవుల అనంతరం కళాశాలకు వచ్చిన ఉద్యోగులు తాళం పగులగొట్టి ఉండటం చూసి అధికారులకు సమాచారం అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఇంజనీర్ కుమార్‌రాజాలు చోరి యత్నం జరిగిన కళాశాలకు వచ్చి పరిస్తితులను పరిశీలించారు. అనంతరం క్లూస్ టీంకు సమాచారం అందించగా వారు వర్సిటీకి వచ్చి ఆధారాలు సేకరించారు. చోరీ జరిగిన ప్రాంతం క్షుణ్ణంగా తనిఖీచేసి వేలిముద్రలు తీసుకున్నారు. అలాగే విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందిని విచారించారు. సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించే సమయం, పెట్రోలింగ్ చేసే విధానాలు, విధుల్లో ఉన్న వారి వివరాలు తీసుకున్నారు. గతంలో ఇంజనీరింగ్ కళాశాలలో పలుమార్లు చోరీ జరిగింది. ఇప్పుడు ఫార్మశీ కళాశాలలో చోరీ యత్రం జరగటం వర్సిటీని కలవరానికి గురిచేసింది.

## వేసవిలో తాగునీటికి ఇబ్బందిలేకుండా చూడాలి

**నిజాంపట్నం, మే 12, ప్రభాతవార్త:** ప్రజలకు తాగునీరు ఎంతో ముఖ్యమని వేసవిలో తాగునీటికి కొరతలేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డిడిఓ పద్మ అన్నారు. మంగళవారం మండలంలోని బావాజీపాలెం రక్షిత మంచినీటిసరఫరా పథకం చెరువును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువును నీటితో పూర్తిగా నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగలక్ష్మీ, జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఓ శివకుమార్, రబ్బాని, మీరావలి, గాలివాసు, సుబ్రహ్మణ్యం, రాకేష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## యువత దుర అలవాట్లకు దూరంగా ఉండాలి

**నిజాంపట్నం, మే 12, ప్రభాతవార్త:** యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వరూపరాణి అన్నారు. మంగళవారం మండలంలోని దిండి అదవలలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏది మంచో ఏది చెడో తెలుసుకోవాలని ఆమె కోరారు. 11-18 వయస్సు ఎంతో ముఖ్యమైనదన్నారు. బాల్యవివాహాలు నేరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోరి బాలబాలికలు పాల్గొన్నారు.



# పర్యాటక రంగానికి కేరాఫ్..బే ఆఫ్ బాపట్ల..

### సూర్యలంకలో వాటర్ స్పోర్ట్స్ ప్రారంభం
### లోగోను ఆవిష్కరించిన మంత్రులు కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్

**బాపట్ల,మే12, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల జిల్లా పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ప్రఖ్యాత సూర్యలంక తీరంలో పర్యాటకులను ఆకర్షించేలా రూపొందించిన బే ఆఫ్ బాపట్ల బ్రాండ్ లోగోను, సాహస క్రీడలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని



సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ బాలాజీలతో కలిసి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తీరంలో థ్రిల్లింగ్ రైడ్స్..పర్యాటకులకు వినోదాన్ని పంచేందుకు జెట్ స్కీ రైడ్స్, ఏటీవీ బైక్ రైడ్స్, వాటర్ జోర్బింగ్ వంటి అడ్వెంచర్ యాక్టివిటీస్‌ను మంత్రులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో పర్యాటక రంగం విప్లవాత్మక మార్పుల దిశగా అడుగులు వేస్తోందన్నారు. భవిష్యత్తులో బాపట్ల జిల్లా పర్యాటక ముఖచిత్రం పూర్తిగా మారుతుందని ఈ సందర్భంగా ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు. పెరుగుతున్న యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందన్నారు. డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా తీరం పొడవునా నిరంతర నిఘా పెట్టామన్నారు. ఏవైనా ఆపదలు సంభవించినప్పుడు తక్షణమే స్పందించేలా వాచ్ టవర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీసులు నిరంతరం యాత్రికుల మధ్య ఉంటూ భద్రతను పర్యవేక్షిస్తారన్నారు. పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

స్థానిక యాత్రికులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సందర్శకులకు సైతం భద్రత విషయంలో ఎటువంటి లోటు రాకుండా బాపట్ల జిల్లా పోలీసు యంత్రాంగం సర్వసిద్ధంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీలో బాపట్లకు బంగారు పతకం

### పురుషుల జట్టుకు ప్రథమ స్థానం.. మహిళల జట్టుకు కాంస్యం

**బాపట్ల, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ పోటీల్లో బాపట్ల జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. ఇటీవలే ముగిసిన 13వ అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా పురుషుల జట్టు ఘనవిజయం



సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, మహిళల జట్టు తృతీయ స్థానంతో మెరిసింది. ఈ విజయకేతనం ఎగురవేసిన క్రీడాకారులను, కోచ్‌లను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. విజేతలకు అవార్డులు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా రంగంలో బాపట్ల జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించడం జిల్లాకే గర్వకారణమన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

**విజేతల వివరాలు:**

పురుషుల విభాగం: మరుప్రోలు వారి పాలెంకు చెందిన కావూరి కృష్ణంరాజు సారథ్యంలో జి. లక్ష్మణ్ రెడ్డి, వై. రాజశేఖర్ రెడ్డి, పి. బ్రహ్మా రెడ్డి, లీలా



శివ గణేష్ రెడ్డి, కే. ప్రసాద్ రెడ్డి బృందం ప్రథమ స్థానం సాధించింది. వీరికి కోచ్‌గా కే. హరిప్రసాద్ రెడ్డి, మేనేజర్‌గా కే. జనార్ధన్ రెడ్డి వ్యవహరించారు.

మహిళల విభాగం: ఎస్.కే. కరిష్మా కెప్టెన్సీలో మహితా రెడ్డి, జే. ప్రవళిక, జి. మానస, పి. ధరణి, ఎస్. కార్తీక్ వెన్నెల సభ్యులుగా ఉన్న జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ జట్టుకు ఎం. సాయికుమార్ కోచ్‌గా, లక్ష్మీ తిరుపతమ్మ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నక్కల అర్జునరావు, సెక్రటరీ మంతెన సుబ్బరాజు, జాయింట్ సెక్రటరీ మరక సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సకల వసతులు కల్పించాలి

### అధికారుల సమీక్షలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశం

**బాపట్ల,మే12,ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సకాలంలో కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు రూంలో విద్యాశాఖపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. రానున్న నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థి కిట్ల పంపిణీ: స్కూళ్లు తెరిచే నాటికే విద్యార్థులకు కిట్లను సిద్ధం చేయాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుదీకరణ పనుల్లో జాప్యం ఉండకూడదు. పాఠశాలల్లో భద్రత కోసం సీసీటీవీల ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు. ఆరోగ్యం పోషణ: విద్యార్థుల్లో రక్తహీనత (అనీమియా) నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతగా అమలు చేయాలనీ తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధి:** ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్‌తో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ క్లాసులు నిర్వహించి, జాబ్‌మేళాల ద్వారా ఉపాధి కల్పించాలన్నారు. పీఎం శ్రీ: కేంద్ర ప్రభుత్వ పథకమైన ఖిపీఎం శ్రీఖి కింద



ఎంపికైన పాఠశాలల్లో పనులను పర్యవేక్షించాలన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందాలన్నారు. ఉపాధ్యాయుల హాజరు, యూడైస్ డేటా నమోదులో పారదర్శకత ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) పి.వి. శ్రీనివాస్ సింగ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి మాధవి మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులపై కేసుల బనాయింపు విచారకరం : కన్నెగంటి రమేష్‌బాబు

**రేపల్లె, మే 12, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో 520 మంది కార్మికులపై కేసులను బనాయించడం విచారకరమని ఎఐటియుసి రేపల్లె ఏరియా గౌరవాధ్యక్షుడు కన్నెగంటి రమేష్‌బాబు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నోయిడా కార్మికులకు మద్దతుగా మంగళవారం నేషనల్ డిమాండ్స్ డే పిలుపులో భాగంగా రేపల్లె ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎఐటియుసి, సిఐటియుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కన్నెగంటి రమేష్‌బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నిర్బంధ చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ దేశంలో ఏ రంగంలోనైనా పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించరాదన్నారు. స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కనీస వేతనాలను సవరించి 15 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ 2011 ధరల ప్రకారమే పారిశ్రామిక కార్మికులకు వేతనాలు



అమలు చేయడం శోచనీయమన్నారు. సమస్యలకు పరిష్కారం లభించకుంటే ఆందోళన తీవ్రతరం చేయాల్సి వస్తుందని మణిలాల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బాపట్ల జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోన శ్రీనివాసరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, ఆర్టీసీ విభాగం కార్యదర్శి రంగనాథ్, కె.ఆశీర్వాదం, డి.ప్రభాకర్, డి.బాబూరావు, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ సేవలు ఇక ఇంటి చెంతకే

### నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్‌ఖికు దరఖాస్తుల ఆహ్వానం



**బాపట్ల,మే12. ప్రభాతవార్త ప్రతినిధి:** సొంత ఊర్లోనే ఉంటూ ఐటీ నిపుణులు, ఫ్రీలాన్సర్లు తమ విధులను నిర్వహించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఖిఆంధ్రప్రదేశ్ నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ పాలసీ 202530ఖి జిల్లాలో కార్యరూపం దాల్చనుంది. ఈ పాలసీ కింద వర్క్‌స్పేస్ (పని ప్రదేశం) కల్పించేందుకు ఆసక్తి ఉన్న డెవలపర్ల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ .వినోద్ కుమార్ మంగళవారం తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని వ్యక్తిగత నిపుణులు, ఫ్రీలాన్సర్లు మరియు సూ సంస్థలకు మెరుగైన వసతులతో కూడిన పని స్థలాలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. తమ భవనాలు లేదా ఖాళీగా ఉన్న పని ప్రదేశాలను లీజుకు ఇవ్వాలనుకునే డెవలపర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**ముఖ్య వివరాలు ఇవే:** పాలసీ కాలపరిమితి: 2025 నుంచి 2030 వరకు.

అమలు సంస్థ: ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ తరఫున ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్.

ఆదునిక వసతులతో వర్క్‌స్పేస్ సదుపాయం కల్పించగల డెవలపర్లు దరఖాస్తు చేసుకోవద్దు అని ఆయన తెలిపారు.

కేవలం ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆసక్తి గల డెవలపర్లు పూర్తి వివరాల కోసం మరియు దరఖాస్తు సమర్పణ కోసం ఈ క్రింది అధికారిక వెబ్‌సైట్లను సందర్శించవచ్చు https://investandhra.ap.gov.in www.apts.gov.in జిల్లాలోని నిరుద్యోగ యువతకు, ఐటీ రంగ నిపుణులకు ఈ నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని, డెవలపర్లు పెద్ద ఎత్తున ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కిశోర బాలికలు నైపుణ్యాభివృద్ధి సాధించాలి

**రేపల్లె, మే 12, ప్రభాతవార్త:** నైపుణ్యాభివృద్ధికి అవసరమైన అంశాలలో శిక్షణ పొంది స్వయం ఉపాధి సాధనకు కిశోర బాలికలు కృషి చేయాలని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో ఎం.సుచిత్ర అన్నారు. మంగళవారం రేపల్లె మండలంలోని నల్లూరుపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



వేసవి కాలాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం ఆరోగ్యకరమైన భవిష్యత్‌కు అత్యవసరమని చెప్పారు. చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగిఉండాలని ఆమె సూచించారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్ లోపం నివారణకు పౌష్టికాహారం, ఆకుకూరలు, పండ్లు, పాలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలబాలికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకున్నందుకు కేసు నమోదు

**రేపల్లె, మే 12, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం పక్కనే జరుగుతున్న ఎలక్ట్రికల్ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారులపై దౌర్జన్యం చేసిన నాగిశెట్టి పవన్ తేజ, మరి కొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట రాజ్యలక్ష్మి మంగళవారం తెలిపారు. అభివృద్ధి పనులను అడ్డుకున్న నేరంపై రేపల్లె విద్యుత్ శాఖ డిఇఇ దాసరి శ్యామ్‌సుందర్‌రావు ఫిర్యాదు మేరకు రేపల్లె సిఐ అశోక్‌కుమార్ ఆదేశాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆమె చెప్పారు.

## వైభవంగా హనుమత్ జన్మదినోత్సవం

నిజాంపట్నం, మే 10, ప్రభాతవార్త: ఆంజనేయస్వామి పుట్టినరోజును మండలంలోని వివిధ దేవాలయాలలో వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి, కూచినపూడిలోని శ్రీ అభయాంజనేయస్వామి, అడవులదీవిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలలో ఉదయం నుంచి ప్రత్యేక పూజాది కార్యక్రమాలను జరిపించారు. వివిధ రామాలయాలలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి తమలపాకులతో ఆకుపూజ, అప్పాలతో పూజాది కార్యక్రమాలను జరిపించారు. భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి పూజాది కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

### సిబ్బందికి అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**బాపట్ల.మే12,ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్న నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీస్తుంది. తెలిసిన రోడ్డే కదా.. కొంచెం దూరమే కదా.. అని హెల్మెట్ లేకుండా ప్రయాణించడం తగదు. ప్రజల ప్రాణాలను కాపాడే పోలీసులే



ఇతరులకు ఆదర్శంగా నిలవాలి" అని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలో ఖిఆప్ సబ్ కి అవాజ్ఖి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 120 మంది మహిళా పోలీసులు, హోంగార్డులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులేనని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తలకు గాయాలు కావడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయని, దీనిని నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా శిరోరక్ష ప్రాణరక్షఖి పేరుతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు సిబ్బందికి హెల్మెట్ ధరించడాన్ని తప్పనిసరి చేశామన్నారు.

**బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక నిఘా:**

జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ఖిబ్లాక్ స్పాట్స్ఖిగా గుర్తించామన్నారు. ఆయా చోట్ల ఇతర శాఖల సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సూర్యలంక, వాడరేవు వంటి పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి పెరగడం వల్ల వాహనాల రద్దీ పెరిగిందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సామాజిక బాధ్యతతో హెల్మెట్లు అందజేసిన ఖిఆప్ సబ్ కి అవాజ్ఖి సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ రాధా మాధవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఈశ్వరరావు, ఆర్ఐలు మోలిద్దీన్, శ్రీకాంత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### బాపట్లలో అఖిలపక్ష కార్మిక సంఘాల నిరసనోయిడా కార్మికులపై నిర్బంధం ఆపాలని డిమాండ్

**బాపట్ల.మే12, ప్రభాత వార్తా ప్రతినిధి:** దేశవ్యాప్తంగా ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. బాబురావు, ఎం. ప్రసాద్, డి. రవి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ధ్వజమెత్తారు. నోయిడాలో తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలకు పాల్పడటం




దుర్మార్గమన్నారు. సుమారు 520 మంది కార్మికులపై తప్పుడు కేసులు బనాయించి అరాచకత్వానికి తెరలేపారని ఆరోపించారు. కనీస వేతనాలు అమలు చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా, నిరసన తెలిపే కార్మికులను అణచివేయడం మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల వైఖరికి నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కనీస వేతనాలను సవరించి 15 ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికీ 2011 నాటి ధరల ప్రకారమే వేతనాలు చెల్లించడం హాస్యాస్పదం. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే వేతనాలను సవరించాలి" అని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26,000 తక్షణమే అమలు చేయాలన్నారు. విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలన్నారు. కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. నోయిడా కార్మికులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు కె. శరత్, ఎం. కిరణ్, కె. నాగేశ్వరరావు, బ్రహ్మాం, చిన్ని, రాజ్ కుమార్, ఐఎన్‌టీయూసీ నాయకులు యుగంధర్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## అమేజాన్ 90వేల డెలివరీ సిబ్బందికి ఆరోగ్యబీమా

**విజయవాడ, మే 12, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా 90వేల మంది డెలివరీ సిబ్బందికి ఆరోగ్య బీమాను విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ సలీమ్ మెమన్ తెలిపారు. సాధారణ వైద్య ఖర్చుల కోసం ఔట్ పేషెంట్ కవరేజీ, ఆసుపత్రిలో చేరి చికిత్స పొందేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందుతుంది. లాస్ట్‌మైల్ డెలివరీ విభాగాల్లో పనిచేసే సిబ్బంది అందరికీ వర్తించే ఈ సదుపాయం కింద మెడిక్లెయిమ్ కవరేజీని రూ. 1.5 లక్షలకు పెంచగా, ఓపీడీ ఖర్చులు ఇప్పుడు రూ.10వేల వరకు కవరేజీ, రూ. 10 లక్షల సామూహిక వ్యక్తిగత ప్రమాద కవరేజీ అందిస్తున్నామన్నారు.

## న్యూరోబియన్ నర్వ్ పెయిన్ రిలీఫ్ క్రీమ్

**విజయవాడ, మే 12, ప్రభాతవార్త :** న్యూరోబియన్, నరాల సంబంధిత నొప్పి, జలదరింపు, చేతులు, కాళ్లలో కలిగే మంట నుంచి ఉపశమనానికి న్యూరోబియన్ నర్వ్ పెయిన్ రిలీఫ్ క్రీమ్‌ను విడుదల చేసినట్లు ప్రోక్టర్ గ్యాంబుల్ హెల్త్ లిమిటెడ్ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ్ కుమార్ పంపన తెలిపారు. పెయిన్ రిలీఫ్ క్రీమ్కా, ఫ్లెసిన్, మెంథాల్, కర్పూరం, యూకలిప్టస్ ఆయిల్ వంటి వైద్యపరంగా నిరూపితమైన పదార్థాలను సౌకర్యవంతమైన రోల్‌ఆన్ అప్లికేటర్‌తో సమ్మిళితంతో అందిస్తున్నామన్నారు.

## సోనీ ఇండియా నుండి బ్రావియా 311 టీవీ

విజయవాడ, మే 12, ప్రభాతవార్త : ఎక్స్ఆర్ ప్రాసెసర్, 4కె 120 హెడ్జ్ పనితీరు, ఎక్స్ఆర్ ట్రిలుమినోస్ ప్రో, డాల్బీ విజన్, డాల్బీ అట్మోస్ వంటి ఆధునిక ఫీచర్లతో బ్రావియా 311 టీవీని 55, 65 అంగుళాల సైజ్‌తో విడుదల చేసినట్లు సోనీ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఏఐ ఆధారిత ఎక్స్ఆర్ ప్రాసెసర్ మరింత సహజమైన విజువల్స్‌ను అందిస్తుందని, గేమింగ్, సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. త్వరలో 100 అంగుళాల భారీ స్క్రీన్ వేరియంట్‌ను కూడా విడుదల చేయనున్నామన్నారు.

# విద్యా సంస్థల బస్సులు తనిఖీలు

**రేపల్లె, మే 12, ప్రభాతవార్త:**

భట్టి ప్రోలులోని విశ్వశాంతి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం బస్సులను బాపట్ల జిల్లా రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి.రంగారావు తనిఖీ




చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యా సంస్థల బస్సుల ఫిట్‌నెస్, బ్రేకింగ్ సిస్టమ్, టైర్ల కండిషన్, అత్యవసర కిటికీలు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు వంటి నిబంధనలను పాటించాలని సూచించారు. బాపట్ల జిల్లా పరిధిలో విద్యార్థుల రవాణాకు సంబంధించిన బస్సుల విషయంలో రవాణా శాఖ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. బట్టిప్రోలులోని విశ్వశాంతి విద్యా సంస్థకు చెందిన బస్సులు నిబంధనల ప్రకారమే ఉన్నాయని తనిఖీలలో నిర్ధారించినట్లు ఆయన తెలిపారు.

